**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ.14.02.2026** **సమయం.19.05 గంటలు**

**<u>ముఖ్యాంశాలు</u>**

**1.** బిజేపి నేతృత్వంలోని nda ప్రభుత్వం ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి గత పదకొండేళ్లలో అయిదున్నర లక్షల కోట్ల రూపాయలు కేటాయించిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.

**2.** రైల్వేల ద్వారా సరుకు రవాణా ఖర్చులు తగ్గించేందుకు రానున్న మూడేళ్ళలో 18 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 124 గతిశక్తి టెర్మినల్స్ ఏర్పాటు చేస్తారని రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు.

**3.** పని ప్రదేశాలలో మహిళల భద్రతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణ దేవి చెప్పారు.

**4.** Icc టీ 20 ప్రపంచ cup క్రికెట్ టోర్నమెంట్ లో ఈరోజు Ireland omanని, ఇంగ్లండ్ Scotland ని ఓడించాయి.

## <u>PM ASSAM VISIT</u>

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు అసోంలో **5,450** కోట్ల రూపాయలకు పైగా విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించి, ప్రారంభోత్సవం చేశారు. గువాహటిలో బ్రహ్మపుత్ర నదిపై **3,000** కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కుమార్ భాస్కర్ వర్మ సేతును ప్రారంభించారు. గువాహటి, ఉత్తర గువాహటి మధ్య నిర్మించిన ఈ వంతెన ప్రారంభోత్సవం అనంతరం ప్రధాన మంత్రి కామ్ రూప జిల్లాలోని అమింగాప్‌లో ఐఐఎం గువాహటి తాత్కాలిక క్యాంపస్ ఈశాన్య ప్రాంత జాతీయ డేటా సెంటర్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. దేశంలోని నాలుగు నగరాలకు చెందిన పీఎం-ఈబస్ సేవా పథకం కింద **225** ఎలక్ట్రిక్ బస్సులను కూడా ఆయన

ప్రారంభించారు. గువాహటి కోసం 100 బస్సులు, నాగపూర్ భాప్‌నగర్‌కు తలా 50, చండీగఢ్‌కు 25 బస్సులు అందుబాటులోకి వచ్చాయి. ఉదయం దిబ్రూగఢ్ జిల్లాలో జాతీయ రహదారిపై మోరస్ బైపాస్ వద్ద 100 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీని ప్రారంభించి, యుద్ధవిమానాలు, రవాణా విమానాలు, హెలికాప్టర్ల వైమానిక ప్రదర్శనను వీక్షించారు. అస్సాం లో ఒకరోజు పర్యటనలో భాగంగా గువాహటిలో నిర్వహించిన బూత్ స్థాయి విజయ సంకల్ప సభలో ప్రసంగిస్తూ, అసోం సహా మొత్తం ఈశాన్య ప్రాంతాన్ని భారతదేశానికి అష్టలక్ష్మిగా అభివర్ణించారు. గత 11 సంవత్సరాల్లో బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం ఈశాన్య ప్రాంత అభివృద్ధికి కీలక పాత్ర పోషించిందన్నారు. కాంగ్రెస్ పాలనలో ఈ ప్రాంతం నిర్లక్ష్యం చేయబడిందని విమర్శించారు. గత 11 సంవత్సరాల్లో ఈశాన్యానికి 5.5 లక్షల కోట్ల రూపాయలకు పైగా కేటాయించామని, మౌలిక సదుపాయాల్లో అపూర్వ అభివృద్ధి కనిపిస్తోందన్నారు.

బీజేపీ ప్రభుత్వం వచ్చిన తర్వాతే అసోం దేశానికి కీలక వృద్ధి కేంద్రంగా మారిందన్నారు. కనెక్టివిటీ, మౌలిక సదుపాయాల అభివృద్ధిపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని, ఇది యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి అసోంకు పన్నుల పంపిణీ కింద రికార్డు స్థాయిలో 49,725 కోట్ల రూపాయలు కేటాయించామని, రాష్ట్రంలో నదీ పర్యాటక మౌలిక వసతులు అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## EVE. RAILWAY – REFORMS:

రైళ్లలో ఇకపై సాధారణ కోచ్‌లను కూడా ఫస్ట్ క్లాస్ కోచ్‌ల మాదిరిగానే శుభ్రం చేస్తామని కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రకటించారు. రైల్వే సంస్కరణలపై న్యూఢిల్లీ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రారంభ దశలో ఆరు నెలల్లో 80 సుదూర గమ్యాలకు వెళ్ళే రైళ్లను గుర్తించి ఈ శుభ్రత కార్యక్రమాన్ని అమలు చేస్తామని తెలిపారు. ఈ

రైళ్లలో ఒకటి నుండి ఒకటిన్నర గంటల వ్యవధిలో ఒక సారి శుభ్రపరిచేలా ప్రత్యేక సిబ్బందిని నియమిస్తామని చెప్పారు. మరుగుదొడ్లు, చెత్త బుట్టలు, కేబిన్లను నిరంతరంగా శుభ్రపరిచేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. దుప్పట్ల పంపిణీ, సేకరణ, ప్యాకింగ్, శుభ్రపరిచే పనులను ఒకే ఏజెన్సీకి అప్పగించి బాధ్యతాయుతంగా నిర్వహిస్తామని చెప్పారు. మూడు సంవత్సరాల్లో 18 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మొత్తం 124 గతి శక్తి కార్గో టెర్మినళ్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇవి బహుముఖ రవాణా అనుసంధానాన్ని పెంచి దేశవ్యాప్తంగా లాజిస్టిక్ ఖర్చులను తగ్గిస్తాయని చెప్పారు. భారతీయ రైల్వేలు ప్రపంచంలో రెండవ అతిపెద్ద సరుకు రవాణాదారుగా ఏడిగిందని తెలిపారు. గత దశాబ్దంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రభుత్వం సుమారు 180 సంస్కరణలు అమలు చేసిందని, ఈ ఏడాది 52 వారాల్లో 52 ప్రధాన సంస్కరణలు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు.

**WCD-SHE BOX:**

ప్రతి ఉద్యోగ రంగాన్ని మహిళలకు సురక్షితంగా మార్చడం సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని మహిళా శిశు అభివృద్ధి మంత్రి అన్నపూర్ణా దేవి చెప్పారు. న్యూఢిల్లీలో పని ప్రదేశాలలో మహిళల భద్రతపై నిర్వహించిన జాతీయ సదస్సులో మాట్లాడుతూ మంత్రి షీ - బాక్స్ పోర్టల్ ద్వారా మహిళలు తమ ఫిర్యాదులను సులభంగా నమోదు చేసుకునే వీలు కలిగిందన్నారు. పలు కార్యాలయాలు ఈ కేంద్ర పోర్టల్‌లో తమ పేర్లు నమోదు చేసుకున్నాయని తెలిపారు. వికసిత భారత్ ప్రయాణంలో మహిళల భద్రతకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందన్నారు. 2026 యూనియన్ బడ్జెట్ మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇచ్చిందని ప్రశంసించారు. ఉజ్వల యోజన, ముద్ర యోజన వంటి పథకాలు మహిళల సంక్షేమానికి దోహదపడుతున్నాయని పేర్కొన్నారు. పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టం 2013 అమలును బలోపేతం చేయడం ఈ సదస్సు లక్ష్యమని తెలిపారు. ఈ

కార్యక్రమంలో మహిళా శిశు అభివృద్ధి శాఖ రాష్ట్ర మంత్రి సావిత్రి ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ కార్యాలయ భద్రత ప్రతిజ్ఞ చేయించారు.

## VAISHNAW-AI:

కృత్రిమ మేధస్సు ఐదవ పారిశ్రామిక విప్లవానికి శక్తినిస్తుందని, ఇది సమాజంపై ప్రభావం, పాలనపై దృష్టి సారిస్తుందని ఎలక్ట్రానిక్స్ ఐటి మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. ఈ ఏడాది భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ సమ్మిట్‌లలో ఒకటిని నిర్వహిస్తుందని ఆయన తెలిపారు. ముంబై-అహ్మదాబాద్ బుల్లెట్ ట్రైన్ వచ్చే ఏడాది ప్రారంభమవుతుందని చెప్పారు. పరిశ్రమలు, విద్యార్థులు, సమాజం ఏఐ విప్లవానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.

## PRASADA ELECTRONICS:

భారత్ అభివృద్ధి చెందుతున్న దేశాలకు స్వరంగా నిలుస్తోందని, సాంకేతికతను గ్రామీణ స్థాయిలో ప్రజల జీవితాలను మార్చేలా ఉపయోగిస్తున్నామని ఎలక్ట్రానిక్స్ ఐటి శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద అన్నారు. కృత్రిమ మేధస్సు ద్వారా అంతరాలను తగ్గించాలి గానీ పెంచకూడదన్నారు. మొబైల్ వినియోగం, సోషల్ మీడియా విస్తరణతో పాటు యువ వినియోగదారులకు రక్షణ చర్యలు అవసరమని తెలిపారు. ఆన్‌లైన్ జూదాన్ని అరికట్టేందుకు తీసుకున్న నిర్ణయాత్మక చర్యల వల్ల అనేక కుటుంబాలకు ఆర్థిక ఇబ్బందుల నుంచి రక్షణ పొందాయని పేర్కొన్నారు.

**SPECIALTRAINS -VAISHNO DEVI:**

హోలీ పండుగ సందర్భంగా ప్రయాణ సౌకర్యం కోసం ఉత్తర రైల్వే జమ్మూ డివిజన్ 2026 ఫిబ్రవరి-మార్చిలో శ్రీమాత వైష్ణో దేవి కత్రా స్టేషన్ నుండి న్యూఢిల్లీ వారణాసికి ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు ప్రకటించింది. ఈ రైళ్లు మార్గమధ్యంలోని ప్రధాన స్టేషన్లలో ఆగుతాయి. జమ్మూ కాశ్మీర్, పంజాబ్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల ప్రయాణికులకు సౌకర్యం ఉంటుంది. పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని టికెట్ లభ్యత మెరుగుపరచడం, సురక్షిత ప్రయాణం కల్పించడం లక్ష్యం. ఐఆర్‌సీటీసీ గుజరాత్‌లోని ప్రతాప్‌నగర్ నుండి శ్రీమాత వైష్ణో దేవి కత్రాకు పూర్తి చార్జీ టూరిస్ట్ రైలును ప్రారంభించింది.

**IMD- WEATHER:**

హిమాచల్ ప్రదేశ్‌లో రేపటివరకు దట్టమైన పొగమంచు పరిస్థితులు కొనసాగనున్నాయని భారత వాతావరణ శాఖ అంచనా వేసింది. అరుణాచల్ ప్రదేశ్‌లో రేపటివరకు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. జమ్మూ కాశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో వచ్చే రెండు నుంచి మూడు రోజులు ఇలాంటి పరిస్థితులు కొనసాగుతాయని తెలిపింది. ఉత్తర పశ్చిమ మధ్య భారతదేశంలో కనిష్ఠ ఉష్ణోగ్రతల్లో పెద్ద మార్పు ఉండదని పేర్కొంది. తీర కర్ణాటక, కొంకణ్, గోవా ప్రాంతాల్లో వచ్చే రెండు రోజులు వేడి ఆర్ద్రమైన వాతావరణం నెలకొంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది.

## **CRICKET T 20 WORLD CUP TARGET:**

**ICC T20 World Cup క్రికెట్ టోర్నమెంట్ లో ఈ రోజు జరిగిన మ్యాచ్ లలో ఇంగ్లండ్ Scotland పై 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అంతకు ముందు Ireland Omanను 96 పరుగుల తేడాతో కొలంబో లో group B match లో ఓడించింది. ప్రస్తుతం group D match లో New Zealand South Africa అహ్మదాబాద్ లో ఆడుతున్నాయి. టాస్ గెలిచిన సౌత్ ఆఫ్రికా బౌలింగ్ ఎంచుకుంది.**